క్లుప్తంగా

నారాయణపురం ఉప సర్పంచ్‌గా సాంబశివరావు



నారాయణపురం ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సాంబశివరావును అభినందిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: నారాయణపురం ఉపసర్పంచ్‌గా నాలుగో వార్డు సభ్యుడు మరడ సాంబశివ రావు గురువా రం ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. సాంబశివరావు ఉపసర్పంచ్‌గా ఎనిమిదో వార్డు సభ్యుడు అడపాశ్రీను ప్రతిపాదించగా, ఆరో వార్డు సభ్యుడు నేదూరి గంగాధరరావు బలపరిచారు. మిగిలిన సభ్యులు సర్పంచ్ దిడ్ల అలకానంద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివరావును పలువురు అభి నందించారు. ఈవోపీఆర్డీ షంషద్దీన్ పర్యవేక్ష ణలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారు.

కాశిపాడు ఉపసర్పంచ్‌గా నాగరాజు



నాగరాజుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న పంచాయతీ అధికారి

గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామ ఉపసర్పంచ్‌గా తెర్లినాగరాజు గురు వారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ ఉపసర్పంచ్‌గా ఉన్న గాదిరాజు బాలాజీ రాజు రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల సంఘం ఆదే శాలమేరకు తాడేపల్లిగూడెం ఈవోపీఆర్డీ వెం కటేష్ ఆధ్వర్యంలో కాశిపాడు పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ పదవికి ఎన్నిక నిర్వహించారు. ఉపసర్పంచ్ పదవికి ఏడో వార్డు సభ్యుడు తెర్లి నాగరాజు ఒక్కరే నామి నేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికై నట్టు ప్రకటించారు. ఆయనకు ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు. సర్పంచ్ కోట నాగేశ్వర రావు, ఎంపీటీసీ సభ్యురాలు జంపన పద్మావతి రమేష్‌రాజు, సొసైటీ చైర్మన్ కోట సత్యనారా యణ, ఎంపీడీఓ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

నేడు గాలాయగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్

దెందులూరు: మండలంలోని గాలాయగూడెం లో శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, పార్టీ అధ్యక్షులు అంబటి లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సభ్యురాలు సొంగా విమలకుమారి తెలిపారు. ఈ మేరకు గురు వారం సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): మాదక ద్రవ్యాల వల్ల చాలా జీవితాలు నాశనమవుతున్నాయని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సబ్ ఇన్‌స్పె క్టర్ పి.సుబ్బారెడ్డి అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక తంగెళ్లమూడి ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నగరపాలక ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో అనే అంశంపై సందేశాత్మక లఘు చిత్ర నాటక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బారెడ్డి మాట్లా డుతూ మత్తు పదార్థాలు విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్నాయని, సరదాగా అలవాటు చేసుకొని చివరకు మత్తు పదా ర్థాలు లేకుండా ఉండలేని పరిస్థితికి వస్తుందని అన్నారు. మత్తు, మైకంలో చదువుకు దూరమ వుతూ శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారని వివరించారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి.నెహేమియా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావం బాలలపై ఎక్కు వగా ఉంటోందని, ముందు జాగ్రత్తతోనే మాదక ద్రవ్యాల అలవాటు, ఆలోచనలపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసు కురావచ్చని అన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

బాసుదేవాచార్య సేవలు వెలకట్టలేనివి

ఏలూరు రూరల్: సీఐటీయూ జాతీయ నాయ కుడు ఎల్ఐసీ ఏఓఐ వ్యవస్థాపకుడు బాసుదేవా చార్య ఎల్ఐసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారా నికి చేసిన సేవలు వెలకట్టలేనివని వక్తలు కొని యాడారు. ఆయన సంతాపసభ గురువారం ఏలూరులో నిర్వహించారు. ఏఓఐ బ్రాంచ్ అధ్య క్షుడు పి.శ్రీరామ్‌ప్రసాద్, కోశాధికారి వైఎస్ కనకరావు, రాష్ట్ర కార్యదర్శి జి.రవికిషోర్, ఆల్ ఇండియా కౌన్సిల్ సభ్యుడు డీవీ రామకృష్ణ, జోనల్ ఈసీ సభ్యుడు బి.రామ్మోహనరావు, సుధాకర్ తదితరులు బాసుదేవాచార్య చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కుక్కల బెడద నివారించాలి

ఏలూరు రూరల్: నగరంలో వీధి కుక్కల బెడ దను అరికట్టాలని సీపీఎం ఏలూరు నగర కార్య దర్శి పి.కిషోర్ ఓ ప్రకటనలో కోరారు. పత్తేబాద, ఏటిగట్టు, సంజయ్‌గాంధీకాలనీ పరిసరాల్లో వీధికుక్కలు పిల్లలను తీవ్రంగా గాయపరచాయని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం సీఎం జగన్ లక్ష్యం



భీమడోలు : చెట్టున్నపాడులో పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎంపీపీ రామయ్య, మండల కన్వీనర్ సత్యశ్రీనివాస్



ఉంగుటూరు : గొల్లగూడెంలో పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన మంగారావు

భీమడోలు: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ కన మాల రామయ్య అన్నారు. చెట్టున్నపాడులో గురు వారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద రూ.20 కోట్ల విలువ చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సర్పంచ్ జల్లూరి వెంకట నరసమ్మ అభిమాన్యు అధ్యక్షత ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ రామయ్య మాట్లా డుతూ దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతు న్నట్టు చెప్పారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని, తద్వారా రాష్ట్రం దేశం లోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని వివరించారు. సంక్షేమ పథకాలు తమ కుటుంబాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో మహిళలు ముక్తకంఠం తో తెలిపారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వర రావు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీ ఓగిరాల సుజాత నాగదత్త, నాయ కులు ఓరా జయరాజు, కుచ్చెర్ల శాంతిరాజు, మహి ళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదలకు న్యాయం

ఉంగుటూరు: పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్య క్షుడు మరడ మంగారావు అన్నారు. గురువారం గొల్లగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జగన్ హయాంలోనే సంక్షేమం ఫలాలు పేదలకు పూర్తి స్థాయిలో అందాయని, పేదల పిల్లలకు ఇంగ్లిషు మీడియం చదువు అందు బాటులోకి వచ్చిందని మంగారావు అన్నారు. గొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన అభివృద్ధి, సం క్షేమ పథకాల ఆయన ప్రజలకు వివరించారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గం టా శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, పార్టీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, నాయకులు దాసరి సత్యనారాయణ, నాగు పాల్గొన్నారు.



పెదపాడు: అప్పనవీడులో మాట్లాడుతున్న పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి

సంక్షేమ పాలనను మరోసారి ఆశీర్వదించాలి

నిడమర్రు: సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని మంగళవారం నిడ మర్రు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత 53 నెల లుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, అందించిన సం క్షేమంపై ప్రజలకు వివరించామన్నారు. అడవికొ లను సచివాలయం-1 పరిధిలో సంక్షేమ పథకా లతోపాటు, గ్రామ అభివృద్ధికి రూ.27 కోట్లు ప్రభు త్వం కేటాయించిందని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అడవికొలను వాసు లు ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ బోర్డును పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ముందుగా పార్టీ జెండా స్తూపాన్ని ఆవిష్కరించి జెండా ఎగుర వేశా రు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ బ్రోచర్స్ సత్యకుమార్ అందించారు. జిల్లా సర్పంచ్‌ల చాంబర్ ఉపాధ్యక్షుడు పుప్పాల మెహ ర్‌కుమార్, పార్టీ అధ్యక్షుడు పాపోలు వెంకట సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు పోశింశెట్టి గణేష్, నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, సర్పంచ్ పాలా వెంకటేశ్వరరావు, గుండుమోలు రమణ, మాజీ ఎంపీపీ కొండా సంగయ్య, ఎంపీటీసీ మజ్జి శ్రీను, మణికల సత్యనారాయణ తదితరులున్నారు.



నిడమర్రు : సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ సంకు సత్యకుమార్

హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే

పెదపాడు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం ద్వారా పేదల అభివృద్ధికి పాటు పడుతున్నందుకు మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకో వాలని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. అప్పనవీడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ముందుగా సచివాలయం పరిధిలో లబ్ధి వివ రాలను ఫ్లెక్సీను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు బుద్దే రామసీత, బత్తుల ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

జానంపేటలో..

పెదవేగి: అభివృద్ధి సంక్షేమాన్ని అందించే విషయం లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చరిత్ర సృ ష్టించిందని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. గురువారం మండలంలోని జానంపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గన్న ఎంపీపీ తాతా రమ్య స్థానిక సర్పంచ్ చల్లా చక్రధరరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వైఎస్సార్‌సీపీ జెండా జెండా ఎగుర వేశారు. అనం తరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల ప్రద ర్శన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం పీడీఓ జీఆర్ మనోజ్, ఆర్‌ఐ రామకృష్ణ, ఎంఈఓ2 అరుణ్ కుమార్, నాయకులు పంది శ్రీనివాసరావు, జానంపేట బాబు, తాళం సురేష్, కానోళ్ల సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం తగదు



విద్యార్థులకు కళ్లజోళ్లు అందిస్తున్న సీహెచ్‌ఓ విల్సన్

గణపవరం: కంటి సమస్యలపట్ల నిర్లక్ష్యం చూపరా దని, కంటి ఆరోగ్యానికి ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్, సీహెచ్‌ఓ జాలాది విల్సన్ విద్యా ర్థులకు సూచించారు. వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో గత నెలలో నిర్వహించిన కంటి పరీక్షలు నిర్వహించారు. ఆ సందర్భంగా గణప వరం బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో గుర్తించిన సుమారు 80 మంది విద్యార్థులకు కళ్ల జోళ్లు గురువారం పంపిణీ చేశారు. కళ్లజోడు తీసు కున్న ప్రతి విద్యార్థీ నిత్యం కళ్లజోడు ధరించాలని సూచించారు. వారానికి రెండు సార్లు ఆకు కూరలు తీసుకోవాలని, ప్రతి గురువారం ప్రభుత్వం అం దించే ఐరన్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. మండలంలోని మిగిలిన పాఠశాలల్లో విద్యార్థులకూ కళ్లజోళ్లు అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కంటి వైద్యుడు శ్రీనివాస్, హెచ్‌ఎంలు మూర్తి, బాలభాస్కర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ప్రగతిపథం పోస్టర్ ఆవిష్కరణ



జగనన్న ప్రగతి పథం పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: విజయవాడలో ఈ నెల 18వ తేదిన వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం తరఫున నిర్వహించ నున్న జగనన్న ప్రగతి పథ పోస్టర్‌ను గురువారం దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేట్ ఐటీ వింగ్ కోఆర్డినేటర్ రోసిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు అంజి రెడ్డి, వేణురెడ్డి, ఏలూరు జిల్లా అధ్యక్షులు గూడ పాటి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పెదపాడు: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని డీఎఫ్‌ఓ ఎస్‌వీ రవిశంకర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కొల్లేరు అభయారణ్యంలో సున్నిత పర్యావరణ ప్రాంతం ఏర్పాటుపై కొల్లేరు పరిసర గ్రామ ప్రజల్లో అవ గాహన అభిప్రాయణ సేకరణ కోసం గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌ఓ రవిశంకర్ మాట్లాడుతూ కొల్లేరు అభయా రణ్యంలో ఫ్లస్-5 కాంటూరు నుంచి 10 కిలో మీటర్ల వరకు ఉన్న ప్రదేశాన్ని సున్నిత ప్రాంతంగా ప్రతిపాదన చేశారని చెప్పారు. ఈ ప్రతిపాదనపై కొల్లేరు పరిసర ప్రాంత ప్రజలు సాగించే ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. పర్యావరణ శాస్త్రవేత్త స్వప్న మాట్లాడుతూ అత్యంత ప్రమాదకర స్థాయిలో కొల్లేరు జలాలు విషపూరితం గా మారిపోయాయని నివారణ చర్యలు తీసుకోక పోతే సమీప ప్రాంత ప్రజలకు తీవ్రమైన అనారో గ్యాల బారిన పడే అవకాశముందన్నారు. అనం తరం కొల్లేరు ప్రాంత ప్రజల అభిప్రాయాలను సేకరించారు. కార్యక్మరంలో ఎఫ్‌ఎస్‌ఓలు శ్రీధర్, సుజాత, రైతులు ఘంటసాల మోషే, ఘంటసాల ప్రభాకరరావు, నాగేంద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న డీఎఫ్‌ఓ ఎస్‌వీ రవిశంకర్

సీఎం జగన్ గొప్ప పరిపాలనాదక్షుడు

ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: పేద వర్గాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న గొప్ప పరిపాలనా దక్షుడు సీఎం జగన్ అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం ఉంగుటూరులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వాసుబాబు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా వాసుబాబు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా జగన్‌మోహ న్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచి వాలయ వ్యవస్థ తీసుకురావడం ద్వారా సాకార మైందన్నారు. వలంటీర్ల వ్యవస్థతో పాలన ప్రజ లకు దగ్గరైందని, పారదర్శకంగా పాలన సాగుతోం దని వివరించారు. సచివాలయ ఉద్యోగాలిచ్చి యువతను ముందుకు నడిపించిన ఘనత జగన్ దేనని కొనియాడారు. బీసీలకు పెద్దపీట వేశారని తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, సర్పంచ్ వస్కు కుమార్ రాజ, ఉపసర్పంచ్ నాగు, మాజీ సర్పంచ్ శేషగిరి రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.



చిన్నవెల్లమిల్లిలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

రామకృష్ణ స్వామికి గురుపట్టాభిషేకం

దెందులూరు: మండలంలోని పోతునూరు గ్రామంలో శబరిమల అయ్యప్పస్వామి వారిని 18 సార్లు దర్శించుకోనున్న తలారి రామకృష్ణ స్వామిని గురువారం పోతునూరులో అయ్యప్ప స్వాములు గురుపట్టాభిషేకం నిర్వహించారు. మాలధరించిన భవానీలకు, అయ్యప్పస్వాము లకు గత 9 సంవత్సరాలుగా దాతల సహకారం తో భిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సేవలందిస్తున్న రామకృష్ణ స్వామి అభినంద నీయులని అన్నారు. కార్యక్రమంలో మిద్దే గంగ రాజు, పరటాల కొండా, బెజవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

హాట్‌బాక్సులు, నోట్ పుస్తకాల పంపిణీ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 75 మందికి క్యారే జీలు, హాట్‌బాక్సులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్, సభ్యులు ఎం మాలతీ దేవి, ఆర్ రామకృష్ణ, టి.రవి పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ఏలూరు టౌన్ : ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియే షన్ పిలుపు మేరకు స్థానిక ఆర్‌ఆ ర్‌పేటలోని ఆంధ్రాబ్యాంక్, యూని యన్ బ్యాంకు రీజనల్ కార్యా లయం ఎదుట ఏలూరు నగరంలో బ్యాంకు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యాంక్ ఎంప్లాయిస్ సమ న్వయ కమిటీ సెక్రటరీ శ్రీనివా సరావు, యూనియన్ బ్యాంక్ నాయకులు లక్ష్మణరావు మాట్లా డుతూ బ్యాంకుల్లో వివిధ కేట గిరీల్లో పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాం కుల్లో పోస్టులు భర్తీ చేయకపోవటంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతుంద న్నారు. కార్యక్రమంలో సమన్వయ కమి టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మహిళా నాయ కురాలు గాయత్రి, ఉద్యోగులు ఉన్నారు.

అయ్యంకి, రంగనాథన్, పాతూరు సేవలు చిరస్మరణీయం

భీమడోలు: గ్రంథాలయోద్యమంలో ఆద్యు లు అయ్యంకి, రంగనాథన్, పాతూరు సేవ లు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రం థాలయాల్లో మూడో రోజు గురువారం జా తీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనం గా నిర్వహించారు. భీమడోలు శాఖా గ్రంథా లయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో విశ్వవిఖ్యాత చిత్ర కళారారాజు రాజా రవివర్మ 176వ జయంతిని పురస్క రించుకుని చిత్రలేఖనం పోటీలు, మెమరీ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన గ్రంథాలయ పితామహు డు అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథా లయ శాస్త్ర పితామహుడు ఎస్‌ఆర్ రంగ నాథన్, గ్రంథాలయ దస్త్రాల పితామహుడు పాతూరు నాగభూషణం చిత్రపటాలకు లై బ్రరీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెం కట ఉమామహేశ్వరరావు, కళాశాలల అ ధ్యాపకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి సమాజానికి అయ్యంకి, పాతూరు, రంగనాథన్‌లు దైవస మానులని, నవ సమాజ స్థాపనకు వారు చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా తయారుకావాలని వి ద్యార్థులకు సూచించారు. అనంతరం విశ్వ విఖ్యాత కళారారాజు రాజారవి వర్మ స్మరిం చుకుంటూ నిర్వహించిన చిత్రలేఖనం పోటీ ల్లో అధిక సంఖ్యలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది సంప దరావు, అధ్యాపకులు మీరా, బాలు, విజ యలు, టీచర్లు అనిల్‌కుమార్, లక్ష్మి, విద్యా ర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూళ్ల శాఖా గ్రంథాలయంలో..

గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ ఆధ్వ ర్యంలో టీచర్లు నాగేశ్వరరావు, త్రినాథరా జులు వివిధ పాఠశాలలకు జూనియర్, సీని యర్ విభాగాల్లో క్విజ్ పోటీలు, గుండుగొ లను గ్రంథపాలకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో చిన్నారులకు గ్రంథాలయ అవ శ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. హెచ్‌ఎం డోర్నోల్‌కుమారి, టీచర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుల కృషే గ్రంథాలయోద్యమం

గణపవరం: గ్రంథాలయోద్యమంలో పాల్గొన్న మహానుభావుల ఆశయ సాధనకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు దండు సూరిబాబు అన్నారు. గురువారం గణపవరం మండలం పిప్పర శాఖా గ్రంథాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రంథా లయోద్యమ పితామహులు ఎస్‌ఆర్ రంగనా థన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం జీవిత ఘట్టాలను వివరించారు. వారి చిత్రపటాల వద్ద పూల మాలలు ఉంచి నివాళులర్పించారు. విద్యా ర్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. కార్య క్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు ఐఎ న్‌రాజు, గుడ్ల వెంకటకృష్ణారావు, గ్రంథపాల కుడు పి.రంగారావు తదితరులు పాల్గొన్నా రు. గణపవరం శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు.



భీమడోలు: చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు



గణపవరం: పిప్పర గ్రంథాలయం వద్ద మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి సూరిబాబు



దెందులూరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరులో..

దెందులూరు: గ్రంథాలయాలు విజ్ఞానబాం డాగారాలని సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. గురువారం గ్రంథాలయ వారో త్సవాల్లో భాగంగా పోతునూరులో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. పోతునూరు ఉన్నత పాఠ శాల హెచ్‌ఎం మధుసూదనరావు అయ్యంకి వెంకటరామయ్య జీవన విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో పోతునూరు గ్రంథాలయ అధికారి జి.రాం బాబు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పెదపాడులోని శ్రీ కృష్ణ గురుకుల పాఠశా లలో గ్రంథాలయాల వల్ల కలిగే ప్రయోజనా లుపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, లైబ్రరేరియన్ నాయుడు, ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వేల్పుల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదవేగిలో..

పెదవేగి: వ్యాసరచన, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పెదవేగి జడ్పీ ఉన్నత పాఠ శాల తెలుగు ఉపాధ్యాయిని సంధ్యారాణి అన్నారు. పెదవేగి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గురు వారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు తోట అరు ణ్‌మార్ ఉన్నారు.